ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -146 పేజీలు - 08 వెల - 04/-

శనివారం 15 మార్చి 2025



# నిలబడ్డాం... బలపడ్డాం

## భిన్నత్వంలో ఏకత్వమే నా సిద్ధాంతం





**పిఠాపురం మార్చి 14 ఆంధ్ర ప్రగతి :**
'ఇతర మతాలను గౌరవించాలని సనాతన ధర్మం మాకు నేర్పింది. సెక్యులరిజం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. తప్పు ఎవరు చేసినా తప్పని గట్టిగా చెప్పండి.. మతాల ప్రస్తావన వద్దు. ఇప్పుడు మనం వేసింది తొలి అడుగు మాత్రమే. భారతదేశం కోసం చనిపోవడానికైనా సంసిద్ధంగా ఉన్నా.జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురం శివారులోని చిత్రాడలో జరిగిన 'జయకేతనం' సభలో పవన్ ప్రసంగించారు.

### జయకేతన సభలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

- హిందీ పేరుతో విభజన వాదాన్ని ప్రోత్సహించొద్దు
- తమిళ నాయకులకు పవన్ హితవు
- ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిలిచి గెలిచాం.. పార్టీని నిలబెట్టాం
- " మనతో పాటు 40 ఏళ్ల టీడీపీని, ఎన్డీయేను నిలబెట్టాం
- జనసేనకు జన్మస్థలం తెలంగాణ..




6లో

---

## బ్రిటన్‌లో చిరంజీవికి అరుదైన గౌరవం

బ్రిటన్ పార్లమెంట్లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కారం



8లో

## ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె

- వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు వివిధ డిమాండ్లపై ఐబీఏతో చర్చలు
- చర్చలు సఫలం కాలేదని యూఎఫ్‌బీయూ వెల్లడి
- సమ్మెకు పిలుపునిచ్చిన తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ




2లో

## వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం...

సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు




2లో

## సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

- పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు
- వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు
- నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం
- గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి
- పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు

ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు..

2లో



## అమరావతికి ప్రధాని మోదీ!

### ఏప్రిల్ 3, 4 వారాల్లో వచ్చే అవకాశం



**విజయవాడ, మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** రాజధాని అమరావతి పనులకు ఏప్రిల్ మూడు, నాలుగు వారాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేసే అవకాశముందని తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడు అమరావతికి రావాల్సిందిగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణ కార్యక్రమ పర్యటనకు మోదీ తప్పకుండా వస్తారని చెబుతున్నారు. అయితే, ఇంతవరకు ఎవరూ ధ్రువీకరించలేదు. విభజన తర్వాత టీడీపీ అధికారంలోకి వచ్చాక 2015, అక్టోబరు 22న అమరావతి పనులకు మోదీ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ, శాసనమండలి, డీజీపీ కార్యాలయాలను ప్రభుత్వం పూర్తిచేసింది. అయితే, వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి విధ్వంసం జరగడమే కాకుండా, రాజధానిని అటకెక్కించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది.

# సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష లేదు

## పార్టీలకు అతీతంగా అందరికీ వర్తింపు

## వైకాపా నాయకులతో చెట్టాపట్టాలేయవద్దు

## నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం

## గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించాలి

## పిఎం సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయాలి

## పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి **మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం పార్టీ నేతలకు చంద్రబాబ నాయుడు మరోమారు స్పష్టం చేశారు. నేను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు.. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు.. మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అని అన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు? ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు? రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున



అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలన్నారు.. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని సూచించారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు.

# ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె: యూఎఫ్‌బీయూ

**మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** వారంలో ఐదు రోజుల పని దినాలతో పాటు పలు డిమాండ్లపై ఇండియన్ బ్యాంకు అసోసియేషన్స్ (ఐబీఏ)తో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మెను ప్రకటించింది.ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులు, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్న అంశాలు యూఎఫ్‌బీయూ డిమాండ్లలో ఉన్నాయి. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని, ఇవి ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని యూఎఫ్‌బీయూ ఆందోళన వ్యక్తం చేస్తోంది. గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ. 25 లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపును ఇవ్వాలని తొమ్మిది బ్యాంకు ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తోంది.

# గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం రాదు

## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్



**న్యూఢిల్లీ:** గ్రీన్‌కార్డు ఉన్నంత మాత్రాన అమెరికా లో నిరంతరం ఉండలేరని, ఆ హక్కు గ్రీన్‌కార్డు హోల్డర్లకు ఉండబోదని, అమెరికా ప్రభుత్వం తలచుకుంటే వారిని వారి దేశాలకు డిపోర్ట్ చేయొచ్చ ని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్ అన్నారు. అ మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రంప్ గోల్డ్ కా ర్డ్'ద్వారా విదేశీయులు అమెరికాపౌరసత్వం పొం దొచ్చని, అయితే అందుకు ఐదు మిలియన్ డాలర్లను అమెరికాలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంద న్న నేపథ్యంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు నిర్వహించినందుకుగాను కొలంబియా యూనివర్సిటీ విద్యార్థిని డిపోర్ట్ చేసే విషయం గురించి చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ కార్డు అనేది ప్రవాస చట్టాన్ని ఉల్లంఘించే చర్యలు చేపట్టనంత వరకు అమెరికాలో ఉండి, పనిచేసుకునే శాశ్వత నివాస హక్కును ఇస్తుంది. అమెరికాలో అత్యధిక గ్రీన్ కా ర్డులు కలిగిన వారిలో రెండో స్థానం భారతీయుల దే. 'అమెరికా అధ్యక్షుడు లేక విదేశాంగ కార్యదర్శి ఏ ప్రవాసి అయినా తమ దేశంలో ఉండకూడదనుకుంటే అలాంటి వారికి చట్టబద్ధంగా నివసించే హక్కు ఉండదు' అని వాన్స్ వివరించారు.

# కుంచనపల్లి జాతీయరహదారిపై ప్రమాదం

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

భీమవరం, **మార్చి 14 ఆంధ్ర ప్రగతి :**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రకవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారు భోగెళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమారై నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.

------

# టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమిపూజ




కర్నూల **మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ మజారా కన్నికదిన్నె గ్రామం వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి, టీజీ భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్, ఎంపీ బస్తి పాటి నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెడ్డం శేఖర్ బాబు, పీడీ ఉమాదేవి, ఆర్డీవో భరత్ నాయక్, ఎమ్మార్వో రమేష్ వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ బొజ్జమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, బత్తిన వెంకట్రాముడు, సాంబశివరెడ్డి తుగ్గలి నాగేంద్ర తదితరుల పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం

## శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్



అమరావతి, **మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** జన'సేవా' నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలకు ప్రతీకగా కొనసాగుతోన్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్, పార్టీ ముఖ్య నాయకులకు, జనసైనికులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. 'జనసేన 12వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ అన్నకు అభినందనలు. జనసేన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఏపీ ఆర్థిక, సామాజిక వృద్ధికి జనసేన నిబద్ధత ప్రశంసనీయం. రాష్ట్ర పురోగతి, శ్రేయస్సులో జనసేనపాత్ర అందరికీ ఉజ్వల భవిష్యత్తును ప్రేరేపిస్తుంది' అని ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ సభకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి జనసైనికులు తరలి వచ్చారు. దీంతో పిఠాపురం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.

# సెకీ ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గం

## అవినీతికి పాతరేయకుండా పెద్దపీట -సిఎం చంద్రబాబు తీరుపై సిపిఎం మండిపాటు

విజయవాడ,వ **మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** లక్షా పదివేల కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపే అవినీతికర సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ మరోసారి డిమాండ్ చేసింది. ఒప్పందాన్ని రద్దు చేయబోమని, కొనసాగిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు గతంలో వైసిపి ప్రభుత్వం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) ద్వారా అదానీ సంస్థల నుండి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకున్నది. ఆనాటి ప్రభుత్వ పెద్దలకు 1750 కోట్ల రూపాయల ముడుపులిచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు అమెరికా కోర్టులలో సాక్షాధారాలతో విచారణ జరుగుతున్నది. అనేక ఆధారాలు బట్టబయలు అయ్యాయి. గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి కేంద్రం అండతో రాష్ట్ర ప్రజలకు తీరని నష్టం చేసే ఈ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన కూటమి ప్రభుత్వం రద్దు చేయకపోగా



కొనసాగించడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆమోదించడమే అవుతుంది. గత కొద్ది నెలలుగా ఆలోచిస్తున్నామని, న్యాయ నిపుణులతో మాట్లాడుతున్నామని సన్నాయి నొక్కులు నొక్కిన ముఖ్యమంత్రి నేడు బహిరంగంగా ఒప్పందం కొనసాగిస్తామని ప్రకటించడం శోచనీయం. ఒప్పందం రద్దు చేస్తే పెనాల్టీలు కట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పటం వాస్తవ విరుద్ధం. ప్రపంచంలో శ్రీలంక, బంగ్లాదేశ్ తో సహా అనేక దేశాలు అదానీ సంస్థలతో ఒప్పందాలు రద్దు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం కూడా అనేక కాంట్రాక్టులను తిరగ దోడిరది. కానీ కేంద్రానికి, అదానీకి లొంగిపోయి ఈ ఒప్పందాన్ని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ రంగానికి తీరని హాని కలిగిస్తుంది. ఒప్పందాన్ని రద్దుచేసి ప్రజల్లో విశ్వాసం కల్పించాల్సింది పోయి కార్పొరేట్లకు విశ్వాసం కల్పించే చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం సిగ్గుచేటు. అదానీ ఒప్పందం విషయంలో కేంద్రంలోని బిజెపి గతంలో ప్రభుత్వంలో వున్న వైసిపి, నేడున్న టిడిపి, జనసేన కూటమి ఒకే దారిలో నడుస్తున్నాయి. అవినీతిని బయటికి తీస్తానన్న ముఖ్యమంత్రి గత ప్రభుత్వ అవినీతిని కాపాడటానికి పూనుకోవటం వారి ద్వంద వైఖరికి నిదర్శనం. ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హైకోర్టులో పిల్ కూడా వేశారు. నేడు కూటమి ప్రభుత్వం మాట మార్చి ఆదానీ, జగన్మోహన్ రెడ్డి అవినీతిని కాపాడుతున్నది. మరోవైపు నిన్న శాసన సభలో లోకేష్ జగన్ అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలి. రాష్ట్రానికి హానిచేసే అదానీ, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి. అవినీతి ఒప్పందాలపై విచారణ చేయాలని' సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

# తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

## సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం

## టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం

## బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక



తిరుమల, **మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం...

## సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు



**మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించారు. రేపు (మార్చి 15) అమరావతిలోని వెంకటపాలెంలో జరగనున్న శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి రావాలంటూ సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేగాకుండా, సీఎం చంద్రబాబుకు స్వామివారి ప్రసాదం అందజేశారు. వెంకటపాలెంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి బీఆర్ నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ బీఆర్ నాయుడుకు, టీటీడీ బోర్డు సభ్యులకు సూచించారు. కాగా, చంద్రబాబును కలిసిన వారిలో టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

# జ్యోతి క్షేత్రంలో కూల్చివేతలపై మంత్రి నారా లోకేష్ స్పందనకు హ్యాట్సాఫ్..!

-అటవీ అధికారులు కూల్చిన చోటే మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నేటి నుంచి పనులు మొదలు.

-అసెంబ్లీ వేదికగా దేవాధాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరుల స్పందనకు ప్రశంసలు.

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందన కరువు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 14:
ఈ అసెంబ్లీ వేదిక నుంచి అధికార, ప్రతిపక్ష పార్టీల వాదనలు, సలహాలు, సూచనలు తీసుకొని ప్రభుత్వం ద్వారా ప్రజలకు అవసమైన సేవలు అందిస్తోంది. అయితే కొందరు అటవీ అధికారుల అతి ఉత్సాహం కారణంగా అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన అసెంబ్లీ వేదికకు మారిపోయారు.

కడప జిల్లా జ్యోతి క్షేత్రంలోని అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం, అన్నదాన సత్రం, అనాధల కోసం దాతలు నిర్మించిన షెడ్లు అటవీ అధికారులు కూల్చివేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి, కాశీనాయన భక్తులకు ప్రభుత్వం నుంచి క్షమాపణ కోరుతూ, తప్పు చేసిన అటవీ అధికారులపై చర్యలు తీసుకుంటాం, నా సొంత నిధులతో కూల్చివేసిన కాశీనాయనా ఆశ్రమంలోని షెడ్లు అక్కడే పునర్మిస్తా అని మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడం, గురువారం నుంచే పనులు మొదలు కావడం పట్ల కాశీనాయన భక్తులతో పాటు యావత్ హిందూ సమాజం గర్వించి, సంతోషం వ్యక్తం చేసింది. రాష్ట్ర దేవాధాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ జ్యోతి క్షేత్రంను దేవాధాయ శాఖ పరిధిలోకి తీసుకొని అభివృద్ధి చేస్తాం, రోడ్డు రవాణా శాఖ మంత్రితో మాట్లాడి జ్యోతి క్షేత్రనికి ఆర్ టీ సి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తాం అన్నారు. అటవీశాఖ అధికారులకు భాధితుడు కాబట్టి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలోని నల్లమల అభయారణ్యం నిషిద్ధ అటవీ ప్రాంతంలో శ్రీశైలం, రుద్రకోటేశ్వర, ఓంకారం, మహానంది, నాగలూటి వీరభద్రాలయం, భైర్లూటి రేంజ్ పరిధిలో తిరుమల దేవుడు, గుండ్ల భ్రంహేశ్వర తదితర అతి పురాతన, చారిత్రక పుణ్య క్షేత్రాలు వెలిచాయని, లక్షల మంది భక్తులు కర్ణాటక, మహా రాష్ట్ర, రాయలసీమ జిల్లాల నుంచి శ్రీశైలంకు వందల కిలోమీటర్ల దూరం కాలినడకన నల్లమల అరణ్యం ద్వారానే మహా శివరాత్రి, ఉగాది, కార్తీక పౌర్ణమికి శ్రీశైలం వస్తున్నారని, కాలినడకన వచ్చే వేలాది భక్తులకు దాతలు మంచి నీరు, ఉచిత అన్నదానం ఏర్పాటుకు అటవీ అధికారులు అడ్డంకులు కల్పించడం వల్ల తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం జ్యోక్యం చేసుకొని న్యాయం చేయాలని, ప్రతి సారి ఓంకారం లోని కాశిరెడ్డి నాయన నిత్య అన్నదానం తొలగిస్తామని అటవీ అధికారులు జేసీబిలతో వెళ్లడం, భక్తులు అడ్డుకోవడం, గొడవలు జరగకుండా తాను అడ్డుకోవడం పరిపాటిగా మారిందని అసెంబ్లీలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ అధికారులపై ఘాటుగా ఫిర్యాదు చేశారు.

నెల్లూరు జిల్లా సీతారామాపురం మండలం బేడుసుపల్లెలో కాశమ్మ, సుబ్బారెడ్డిల పుణ్య దంపతులకు జన్మించారు.

నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు ఉమ్మడి రాయలసీమ జిల్లాలో కాశిరెడ్డి నాయన కలియతిరిగి, రాయలసీమ కరువు కష్టాలు దగ్గరుండి చూసి కడుపుకు అన్నం పెడితే మనిషి మనుగడ ఉంటుందని జాతి బేధం లేకుండా కుల, మత, వర్ణాలకు అతీతంగా తన శిష్య బృందంతో అన్నదానం చేయిస్తున్న అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన.

తన శిష్యులు బిక్షాటన చేసి దాతల ద్వారా సేకరించిన ఆ నిధులు, ధన, ధాన్యంతో కాశిరెడ్డి నాయన వేలాది ఆశ్రమాల్లో అనాధలకు, నిరుభాగ్యులకు మేమున్నాం అని భరోసా ఇస్తూ ఆశ్రయం కల్పించి నిత్యా అన్నదానం అందిస్తున్నారు. అన్నదానం సత్రాల్లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించి మూడు పూటల అన్నం పెట్టడం అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన ఆశయం, లక్ష్యం.

గురువుగా కాశిరెడ్డినాయన, ఆయన శిష్యుల సేవాగుణం గుర్తించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు మండల వ్యవస్థ ఏర్పాటు సమయం లోనే కడప జిల్లాలో ఒక మండలానికి కాశిరెడ్డి నాయన మండలంగా ఏర్పాటు చేసి ఆయన సేవలకు ఎన్ టీ ఆర్ ఆనాడే గుర్తింపు ఇచ్చారు.

మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బద్వేల్ వీరారెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితర ఎంతో మంది ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నతాధికారులు కూడా అవధూత శ్రీ కాశిరెడ్డినాయన శిష్యులే. కడప జిల్లా బద్వేల్



నియోజకవర్గం పోరుమామిళ్ల సమీపంలో అప్పటికే వందల సంవత్సరాలనుండి పూజలు అందుకుంటున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి క్షేత్రం ఉన్న అడవిలో అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన జీవసామాధి పొందారు. జ్యోతి క్షేత్రంగా కొన్ని ఏళ్ళుగా స్వామి పూజలు అందుకుంటూ నిత్య అన్నదానం నిరంతరం కొనసాగుతోంది.


కాశిరెడ్డి నాయన ఆశయ లక్ష్యం, ఆయన చూపిన ఆదర్శ మార్గంలో కాశీనాయన శిష్యులు రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లా లలో కూడా అన్ని పుణ్య క్షేత్రాలలో కూడా నిత్య అన్నదానం కొనసాగిస్తున్నారు.

రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లా లలో కొందరు అవధూత శ్రీ కాశిరెడ్డి నాయనను ఇంటి దేవుడుగా భావించి వారి ఇళ్లలోని పిల్లలకు ఆడ బిడ్డ పుడితే కాశమ్మ, మగ బిడ్డ పుడితే కాశన్న, కాశిరెడ్డి అని పేర్లు పెట్టుకొని వారి పుట్టెంటుకలు, వివాహ శుభ కార్యక్రమాలు కూడా కాశీనాయన దేవాలయాల్లో జరుపుకుంటున్నారు.

కడప జిల్లా జ్యోతి క్షేత్రంకు సమానంగా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ఓంకార పుణ్య క్షేత్రంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం నిత్య అన్నదానంలో పోటీ పడుతోంది. అందుకు కారణం బండి ఆత్మకూరు మండల ప్రజల కృషి అనే చెప్పాలి. ప్రతి ఇంటి నుంచి ధనం, ధాన్యంతో పాటు మహిళలు, చిన్నారుల, వృద్ధుల సైతం వందల మంది స్వచ్చందంగా కాశీనాయన ఆశ్రమంలో ఉచితంగా సేవలు అందించడం ప్రత్యేకం.

కాశిరెడ్డి నాయన నిత్య అన్నదానం మెనులో రాయలసీమ వంటకాలు రాగి, జొన్న సంకటి, మిరియాల రసం, మజ్జిగ చారు, బెల్లంతో తయారు చేసిన శనగ బ్యాల్ల పాశం, మజ్జిగ ఉంటాయి. రెండు, మూడు రకాల స్వీట్లు, విజిటబుల్ బిర్యానీ, తెల్ల అన్నం, పప్పు, రెండు రకాల పచ్చడి, సాంబారు, రసం, మజ్జిగ చారు, మజ్జిగ ఇలా ఫైవ్ స్టార్ హోటల్ మెనూ కాశీనాయనా ఆశ్రమాల్లో నిరుపేదలకు, అబాగ్యులకు అందడం దేవుడు అదృష్టంగా భావిస్తారు. ముందు అన్నపూర్ణదేవి, అవధూత కాశిరెడ్డి నాయన చిత్ర పటాలను దర్శనం చేసుకొని ఎవరి ప్లేట్ వారు తీసుకొని అన్నం తిన్న తర్వాత ప్లేట్ కడిగి అక్కడ ఉంచడం ఈ ఆశ్రమాల్లో సాంప్రదాయం.

ఇలాంటి ఉచిత సేవలు అందిస్తున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమాలపై అటవీ అధికారులు దృష్టి పెట్టడం భక్తులను ఆందోళన, ఆచ్చర్యానికి గురించేస్తోంది. అటవీ అధికారులు దాడుల కారణంగా నల్లమల అరణ్యంలోని నంద్యాల – గిద్దలూరు ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ సర్వ లక్ష్మి నరసింహా స్వామి ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న కాశీనాయనా ఆశ్రమం, చదువుల తల్లి శ్రీ కొలనుభారతీ దేవి ఆలయంలో నిత్య అన్నదానం చేస్తున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమాలు అటవీ అధికారులు బలవంతంగా మూయించారు. బండి ఆత్మకూరు మండలం ఓంకార పుణ్య క్షేత్రంలోని కాశీనాయన నిత్య అన్నదానం మూయించడానికి అటవీ అధికారులు అనేక సార్లు ప్రయత్నం చేసినప్పుడు స్థానికులు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సంప్రదిస్తూ అటవీ అధికారులకు ఎమ్మెల్యే ద్వారా నచ్చజెప్పుతూ ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం, పురావత్తు, దేవాధాయ శాఖలు చేయని, పట్టించుకోని,



శిథిలావస్థకు చేరుకున్న పురాతన దేవాలయాలను అవధూత శ్రీ కాశిరెడ్డి నాయన శిష్యులు కలుగొట్ల రామచంద్రారెడ్డి నాయన, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, నంద్యాల కల్పనా సెంటర్ లోని గంగవ్వ, రిటైర్డ్ ఇంజనీర్ శివరామకృష్ణయ్య, తదితరుల పర్యవేక్షణలో వారి సొంత డబ్బు, దాతల సహకారంతో బాగుచేశారు. అందులో వేల ఏళ్లుగా శిథిలావస్థలో నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలోని శ్రీ కొలనుభారతీ ఆలయం, అందులోనే సప్త శివాలయాలు, శ్రీ జనార్ధనస్వామి ఆలయాలకు సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి పునర్మించి నిత్య పూజలు జరిగేలా చేశారు. అలాగే గడివేముల మండలం శ్రీ దుర్గా భోగేశ్వరస్వామీ ఆలయంలో పంచ బుగ్గల కోనేర్ల పునరుద్ధరణ, అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం, ఓంకారంలోని కోనేరు పునరుద్ధరణ, కోటి రూపాయలకు పైగా వెచ్చించి నల్లమల అరణ్యంలోని శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంకు వారధి నిర్మాణం ఇలా అనేక పురాతన ఆలయాల జీర్నోద్ధరణ పనులు కాశిరెడ్డి నాయన శిష్యులే పూర్తి చేశారు. కాశిరెడ్డి నాయనతో మంచి జరిగిందన్న నమ్మకం, భావంతో పాణ్యం బ్రాహ్మణులు వారి కుటుంబ సభ్యులు కలిసి కాశీనాయన శిష్యులు ఎక్కడ శిథిలావస్థకు చేరుకున్న ఆలయాల, జీర్నోద్ధారణ, పునర్మిర్మాణ ప్రతిష్ట పూజలు, ఉచిత చేయడం విశేషం.

నూతనంగా ఏర్పడ్డ నంద్యాల జిల్లా కేంద్రానికి ప్రతి సోమవారం ఫిర్యాదుల కేంద్రాలు జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్. పి కార్యాలయాలలో జిల్లా నలుమూలల నుంచి వచ్చే ఫిర్యాదు దారులకు మధ్యాహ్నం కాశీనాయనా ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం కలెక్టర్, ఎస్పీ ల సలహా మేరకు నేటికీ కొనసాగుతోంది.

# పకడ్బందీగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

**కర్నూలు మార్చి 14 ఆంధ్ర ప్రగతి :**
జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో పకడ్బంధీగా ఈనెల 17నుండి31వరకు పదవతరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 517 పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో జిల్లా వ్యాప్తంగా 40,776 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. ఇందులో 31,410 రెగ్యులర్, ప్రయివేటు 7038, అలాగే ఓపెన్ టెంత్ 2328 విద్యార్థులు రాయనున్నారు.

అన్నీ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు సెక్షన్ 163 బీయన్‌యస్‌యస్ అమలు చేయనున్నారన్నారు.

ఇప్పటికే 172 చీఫ్ సూపరింటెండెంట్లు, 172 డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1840 మంది ఇన్విజిలేటర్లు 7 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, 12 మంది రూట్ అధికారులు, మరొక 12 మంది అదనపు రూట్ అధికారులు, 11 మంది సీ %-%సెంటర్ కస్టోడియన్ల నియామకం పూర్తిఅయ్యింది. పరీక్షకేంద్రాల సమీపంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేసేందుకు ఆదేశాలు జారీ జేయడం జరిగింది. 8 సమస్యాత్మక కేంద్రాలున్నాయి. అవి జెడ్పీహెచ్‌యస్ గార్గేయపురం, జెడ్పీహెచ్‌యస్




వసంతనగర్, జెడ్పీహెచ్‌యస్ ఉలిందకొండ, ఏపియంయస్ సి.బెళగల్, జెడ్పీహెచ్‌యస్ సీ%-%బెళగల్, జెడ్పీహెచ్‌యస్ దేవనకొండ, జెడ్పీహెచ్‌యస్ ఆస్పరి ఏ సెంటర్, జెడ్పీహెచ్‌యస్ ఆస్పరి బీ సెంటర్లు ఉన్నాయి. వీటిపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నాము. 6 కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అవి గార్గేయపురం, రామళ్ళకోట, ఉల్చాల, ఆస్పరి ఏ మరియు బి సెంటర్ ఏపియంయస్ గాజులదిన్నెలలో ఏర్పాటు చేశాము. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఏపియస్ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని దాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి.



పరీక్షాకేంద్రాలలో 24 గంటల విద్యుత్ మరియు తాగునీటి వసతి ఉంటుంది. ప్రతి పరీక్షాకేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అందుబాటులో మెడికల్ కిట్లు ఓఆర్‌యస్ పాకెట్లు ఉంటాయి.

పరీక్షాకేంద్రాల వారీగా ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి అయ్యింది. విధి నిర్వహణలో ఏ చిన్న ఘటన జరిగినా సస్పెన్షన్ వేటు తప్పదన్నారు. పోలీస్‌స్టేషనకు గట్టిబందోబస్తు మధ్య ప్రశ్నాపత్రాలు తరలించామన్నారు. పరీక్షల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుంది.

ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

# స్వర్ణ దేవాలయం ప్రాంగణంలో ఇనుపరాడ్డుతో దుండగుడి దాడి


**మార్చి 14 ఆంధ్ర ప్రగతి :**
పంజాబ్‌లోని అమృత్‌సర్ స్వర్ణ దేవాలయం ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తి ఇనుపరాడ్డుతో దాడి చేయడంతో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు వెల్లడించారు. భక్తులు, స్థానికులు ఉన్న కమ్యూనిటీ కిచెన్ వద్ద దుండగుడు ఇనుపరాడ్డుతో దాడి



చేశాడు. దీంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ దాడిలో గాయపడిన వారిలో శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి చెందిన ఇద్దరు వాలంటీర్లు కూడా ఉన్నారు. గాయపడిన ఐదుగురిని ఆసుపత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులు రెక్కీ నిర్వహించి ఈ దాడికి పాల్పడినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 14 ఆంధ్ర ప్రగతి ::**
తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు



దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.

## అహోబిలంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భూమా

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ మార్చి 14:
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆళ్లగడ్డ తాలూకా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ అహోబిలం క్షేత్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన గ్రామీణ వైద్యులను, రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ప్రతినిధులను భూమా అభినందించారు. ప్రతి ఏటా ఇక్కడ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రథోత్సవం సందర్భంగా ఊరంతా పండుగ వాతావరణం నెలకొందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ బాబుకు, టీడీపీ నాయకులకు,



ఈరోజు ప్రజలు అంతా సుఖశాంతులతో జీవించాలని భూమా ఆకాంక్షించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యులకుతమ సహాయ సహకారాలు కోరితే తప్పకుండా అందిస్తామని భూమా విఖ్యాత్ రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దేవుని దర్శించుకునేందుకు వచ్చిన వేలాదిమంది భక్తులకు గ్రామీణ ఆళ్లగడ్డ గ్రామీణ వైద్యుల సంఘం వైద్యులు ప్రైమ్ కేర్ హాస్పిటల్ సహకారంతో , ప్రేమ్



కేర్ హాస్పిటల్ మేనేజర్ శేఖర్ బిపి షుగర్ తదితర రక్త పరీక్షలు అనంతరం వైద్యులురోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పర్ల దస్తగిరి, రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు వెంకటేశ్వర్లు, విజయ కాంత్ రెడ్డి తిరుపాల్ ఈశ్వర్ వీరేష్ గురప్ప శ్రీనివాసులు మద్దిలేటి యోగి, దొర్నిపాడు మండల గ్రామీణ వైద్యుల సంఘం నాగేంద్ర ,నంద్యాల రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

### -మండల విద్యాధికారిమనోహర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు మార్చి 14:**
దొర్నిపాడు మండలంలో ఈనెల 17 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పూర్తి చేసినట్లు దొర్నిపాడు మండల విద్యాశాఖాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం, దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు అమ్మిరెడ్డి నగరం కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మండల కేంద్రంలో దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మూడు కేంద్రాలలో 181 మంది విద్యార్థిని



విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్దనే మంచినీటి సౌకర్యము, తదితర వసతులను కల్పించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి మాస్ కాఫీకి తావు లేకుండాకట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.
పరీక్షా కేంద్రాల వద్ద 144 వ సెక్షన్ ను కూడా పోలీస్ శాఖ వారు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులందరూ కష్టపడి చదివి పరీక్షలు వ్రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఎంఈఓ మనోహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

### -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.

ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 14: మార్చి 14 న భౌతిక శాస్త్రవేత్త శ్రీ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ గారి జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శ్రీ ఆల్బర్ట్ ఐన్ స్టీన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని



సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.శ్రీ ఆల్బర్ట్ ఐన్ స్టీన్ 1879 మార్చి 14న జర్మనీ లో జన్మించారు.జర్మనీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త. ఆధునిక భౌతికశాస్త్రానికి మూలమైన రెండు సిద్ధాంతాల్లో ఒకటైన జెనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీని ప్రతిపాదించారు ఐన్ స్టీన్. ఆయన తత్త్వశాస్త్రంలో కూడా ప్రభావవంతమైన కృషి చేశారు.. 1921లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పోందారు ఐన్ స్టీన్. క్వాంటం థియరీ పరిణామ క్రమం, పరిణామ క్రమానికి ముఖ్యమైన ఫొటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్ లాను కనిపెట్టినందుకు ఈ బహుమతి అందుకున్నారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీల్లోని సమస్యలపై దృష్టి పెట్టారు ఐన్ స్టీన్. పార్టికల్ థియరీ, అణువుల చలనాలపై వ్యాఖ్యానం చేశారు ఆయన ఉష్ణ లక్షణాల గురించి చేసిన పరిశోధన కాంతి ఫోటాన్ సిద్ధాంతం కనుగొనడానికి ఉపయోగపడింది. 1917లో సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని విశ్వానికి అనువర్తింపచేశారు. ఈయన18ఏప్రిల్ 1955 స్వర్గస్తులైనారు.సమాజానికి సేవ చేసిన మహనీయులను , శాస్త్రవేత్తలను అనుక్షణం స్మరించుకుంటూ విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడుస్తూ మంచి మంచి ప్రయోగాలు చేసి దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మార్చి 14:**
అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ పట్టణ కమిటీకార్యదర్శి ఏ. రణధీర్, అర్బన్ కాలనీ శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ లు డిమాండ్ చేశారు.
శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీ లోని బిలాల్ మసీద్ ఏరియాలలో లో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సిపిఎం పార్టీ పట్టణ కమిటీ బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సెంట్ భూమి ఇస్తామంటున్నారు. గతంలో మూడు సెంట్లు ఇచ్చారు ఇప్పుడు రెండు సెంట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కొనకుండా గత



ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు ఇచ్చారని, దాంట్లో కూడా అనేక మందికి తొలగించారన్నారు.మేము అధికారంలోకి వస్తే పట్టణాలలోని పేదలందరికీ రెండు సెంట్లు స్థలం, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించి తమ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. అలాగే 2001 2003లో ఇచ్చిన పటాదారులకు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో కూడా చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పట్టాలు రద్దు చేశారని అలాగే జగనన్న కాలనీలలో స్థలాలు వచ్చిన పేదలు వేల రూపాయలు ఖర్చు చేసుకొని ఇల్లు నిర్మించుకుంటే హైవేలో మీ స్థలాలు పోయాయి మీకు కొత్త స్థలాలు ఇస్తామన్నారు కానీ ఆ స్థలాలు నేటికీ ఇవ్వలేదన్నారు. 2001 23లో పట్టాలు వచ్చి నేటి వరకు స్థలాలు రానివారికి అలాగే అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీలలో హైవేలో స్థలాలు పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని లేని పక్షంలో పేదలందరిని సమీకరించి సిపిఎం పార్టీగ ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్ వీరన్న, జబివుల్లా, పి. భాస్కర్, స్థానిక నాయకులు చాంద్ భాష, మా భాష, గౌస్,రసూల్,ముర్తుజా, షఫీ, వలి, షకూర్ తో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.

### -నంద్యాల పట్టణ కేంద్రంలో బందోబస్తు ఏర్పాట్లను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు.

### -ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:
నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో నేడు హోలీ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద. జావలి ఆల్ఫోన్స్ నంద్యాల పట్టణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లోనిసీసీ కెమెరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది మరియు ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై విజయానికి సంకేతంగా నిర్వహించేది హోలీ పండుగ.ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందం, శాంతిని నింపాలన్నారు.హోలీ పండుగను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని, ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, హాని కలిగించకుండా రంగులు చల్లుకోవాలన్నారు. సహజ సిద్ధమైన, ఆరోగ్యానికి హాని చేయని రంగులను మాత్రమే వాడాలని,



రసాయన రంగులకు దూరంగా ఉండాలన్నారు.
మహిళల పట్ల గౌరవంగా ఉండాలని, అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారిని ఇబ్బంది పెట్టకుండా, పండుగను జరుపుకోవాలని, నీటిని వృథా చేయకుండా, పర్యావరణానికి హాని కలిగించకుండా హోలీని జరుపుకోవాలి. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.నంద్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్, కల్పనా సెంటర్, శ్రీనివాస్



సెంటర్ ,కొత్త మసీదు, విక్టోరియా రీడింగ్ రూమ్ ,ఓల్డ్ ఈద్గా ,చిత్తలూరి వీధి, ఆత్మకూరు బస్టాండ్, సంజీవనగర్ గేట్ , దబ్రాల మసీద్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్, ఎస్బిఐ కాలనీ, విశ్వ నగర్ ,ఎన్జీవోస్ కాలనీ, బ్యాంక్ కోచింగ్ సెంటర్ ,సాయిబాబా నగర్ మొదలగు ప్రాంతాలలో పికెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు, బ్లూ కోర్స్ వాహనాలతో మూవింగ్ చేయడం మరియు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాక్షించారు.

## అబాండంతాండ మహిళలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చీరలు పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:
నంద్యాల మండలం అబాండం తాండలోని మహిళలకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వీడియో కాల్ ద్వారా హోలీ పండుగ శు భాకాంక్షలు తెలిపి లంబాడి మహిళలను ఆనందింపజేశారు.
శుక్రవారం హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని అబాండం తాండలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లంబాడి మహిళలు ఘనంగా హోలీ వేడుకలు



జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ నాయకురాలు శిల్పా జ్యోతి, టీడీపీ ఎస్. టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమ్మావత్ స్వామినాయక్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రమేష్ నాయక్ లు మాట్లాడుతూ హోలీ పండుగ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అబాండంతాండలోని నిరుపేద 100 మంది మహిళలకు చీరెలు పంపించడం ఆనందంగా ఉందని, హోలీ పండుగరోజు మా ఊరి మహిళలకు ఎంపీ శబరమ్మ పంపిన చీరెలు పంపిణి చేసి, రంగులు చల్లుకుంటూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నామని, పండుగ సందర్బంగా కొత్త చీరెలు అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని స్వామి నాయక్, రమేష్ నాయక్, బైరెడ్డి శబరి వీరాభిమాని కాండులోతు సుధాకర్ నాయక్, విజయానాయక్ లు అన్నారు. ఈ చీరెల పంపిణిలో లక్ష్మి బాయ్, బాలమ్మ బాయ్, శంకరమ్మ బాయ్, మంత్రి బాయ్ తదితర మహిళలు పాల్గొన్నారు.

## లంబాడి మహిళల మధ్య ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హోలీ వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:
వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన ఈ రంగుల పండుగ హోలీ వేడుకలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లంబాడి మహిళల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం బైరాపురం తాండ, గడివేముల మండలం ఎల్ కే తాండ, పై బోగుల, నంద్యాల మండలం అబాండంతాండ మహిళలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హోలీ వేడుకలను పురస్కరించుకొని చీరెలు పంపిణి చేసి లంబాడి మహిళల మధ్య ఆనందోత్సవాల రంగుల పండుగ జరుపుకున్నారు. ఈ రంగుల పండుగ మీ జీవితాల్లో, కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని, అందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కొందరు లంబాడి మహిళలు ఎంపీ డాక్టర్ శబరికి ఫోన్ ద్వారా తమ సమస్యలు



చెప్పుకోగా, మరికొందరు మహిళలు వీడియో కాల్ ద్వారా ఎంపీ శబరి కి హోలీ శుభాకాంక్షలు తెలిపి ఆనందంగా ముచ్చటించుకున్నారు. నా పార్లమెంట్ పరిధిలోని అన్ని తాండాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లంబాడి మహిళలకు హామీ ఇచ్చారు.

# రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు చేస్తాం.

### -సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:
నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు రజక సంఘాల నాయకులు కలిసికట్టుగా రజకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రెండు వేల మంది రజకులతో సంజీవనగర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లను ఏర్పాటున్చేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం దోబిగాట్లకు ఐదు లక్షల మాత్రమే ఇచ్చేదని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. నంద్యాలలో మాడ్రన్ దోబిగాట్ల ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీల లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దోబిల కోసం స్టీమ్ ఐరన్ చేసుకునేందుకు ప్రస్తుతం 150 యూనిట్లు మాత్రమే ఉచితంగా ఇచ్చేవారని కానీ కూటమి ప్రభుత్వంలో 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు.రజకుల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం లో రజకవృత్తిదారుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రజకులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రజక కుటుంబాలకు దోబి ఘాట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తున్నారు. రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతామన్నారు. నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకుల వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యంగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీరాములు ,నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ నాగరాజు , ట్రెజరర్ లు రామకృష్ణ ,సిమెంట్ మద్దిలేటి , సీడ్స్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నెరవాటి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం.

## -ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మరియు ఎంపీ పోచా.









ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మార్చి 14:
నంద్యాల పట్టణం పద్మావతినగర్ నందు నూతనంగా నిర్మించిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్రె రెడ్డి మరియు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెరవాటి కుటుంబ సభ్యులకు, ప్రత్యేకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త నెరవాటి సత్యనారాయణ, డా.నెరవాటి వినోద్ కుమార్, డా. నెరవాటి అరుణకుమారి, డా. సుమన్,డా. ఫాతిమాలకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ నందు అందుబాటులో ఉన్న వైద్య సేవలను నంద్యాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి మరియు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల జిల్లా ప్రజలకు అందుబాటులో నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా 100 పడకల సామర్థ్యం ఉన్న మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈఎన్టీ, ఇన్ఫర్టిలిటీ, గైనిక్, ఆర్థో తదితర స్పెషలైజేషన్ కలిగిన వైద్య సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. మెట్రోనగరాలకు వెళ్ళ వలసిన అవసరంలే కుండా నంద్యాలలో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు.

# లోకహితమే మతం కావాలి

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.





ఆంధ్ర ప్రగతి రుద్రవరం మార్చి 14: లోకహితమే మతం కావాలని, లోక హితాన్ని కాంక్షించని ఏ మతం కూడా సమాజానికి ఎటువంటి ఉపయోగం ఉండదని, అందుకే సనాతన ధర్మం ఏ కార్యక్రమం మొదలు పెట్టినా లోకా సమస్తా సుఖినోభవంతు అనే ధ్యేయ వాక్యంతో పనిచేస్తుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. వాసాపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ, మహిళలకు ఆచారాలు వ్యవహారాలు గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పెనమడి వెంకట కృష్ణా రెడ్డి, హెచ్.వి. రమణారెడ్డి, దుత్తల శివారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసులు, పాణ్యం కేశవరెడ్డి, మునగాల పుల్లారెడ్డి, జంగా భాస్కర రెడ్డి, ఎడవల్లి నాగేశ్వరరావు, నాగేశ్, తలారి వెంకట రమణ, చాకలి నాగయ్యతో టీచర్ నరసింహయ్య, అధ్యాపకులు గాయిత్రి, వై. ప్రసాద్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాలువలను శుభ్రం చేసి, ఫాగింగ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి.

## - రెండో రోజు సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో సమస్యలు వెల్లువ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:** నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర రెండవ రోజు పాదయాత్రలో గాంధీ చౌక్, నభి నగర్,నివర్తి నగర్, జగజ్జనని నగర్, ఫరూక్ నగర్, గుడిపాడిగడ్డ, బాల్కొండ హాల్, ఉప్పరపేట, ఆత్మకూర్ బస్టాండ్ ప్రాంతాలలోని విధుల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు,వీరితో పాటు పార్టీ నాయకులు రామరాజు, వీరసేన, సిపిఎం కార్యకర్తలు బుజ్జి, శివ, ఆంజనేయులు, రానా, సందీప్,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు మాట్లాడుతూ పట్టణంలోని నడిగడ్డ, నబి నగర్ ప్రాంతాలలో కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదని రెండు రోజులకు ఒకసారి తీసుకొచ్చిన చెత్తను రోడ్డుపైనే విచ్చలవిడిగా వేయడం వలన పందులు మేకలు, కుక్కలు తింటూ చెల్లాచెదురుగా చేస్తున్నాయని వాటిపైన నిలబడిన దోమలు ఇళ్లలోకి చేరి రోగాలు వచ్చేలాగా ఉన్నాయని రోడ్డుపైనే ట్రాన్స్ఫారం ఉన్న ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం వలన పశువులు మనుషులు భయాందోళనకు గురవుతున్నారని వెంటనే ఇనుపకంచే ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే ఫాగింగ్ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/- రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు.ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# ట్రేడ్ లైసెన్స్ ను పునరుద్ధరించుకోండి




**కర్నూలు మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** ట్రేడ్ లైసెన్స్ ను పునరుద్ధీకరణ చేసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మూర్తిజ వలి కోరారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని స్థానిక విద్యానగర్ ప్రాంతంలో ట్రేడ్ లైసెన్స్ పునుద్ధీకరణ చేసుకోకుండా కమర్షియల్ షాపులో లాడ్జిలు నడుపుతున్న యాజమాన్యం నుంచి కర్నూల్ నగరపాలక అధికారులు షాపుల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మూర్తి జావలి మీడియాతో మాట్లాడుతూ... కర్నూల్ నగరంలోని విద్యానగర్ ప్రాంతంలో ఉన్న "సాయి ప్రియాంక కంఫర్ట్ ఇన్ " లాడ్జి నుండి 5 సం? ల నుండి ట్రేడ్ టాక్స్ కట్టకపోవడం వలన నగరపాలక అధికారులు బ్యానర్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశామన్నారు. ట్రేడ్ టాక్స్ కట్టేంతవరకు ఇక్కడనుండి కదలబోమని భీష్మించుకొని కూర్చున్నారు. ఇక 43750/- చేసేదేమి లేక సదరు యాజమాన్యం స్పందించి రూ. 43750 చెల్లించడం జరిగిందన్నారు. సకాలంలో మొండి బకాయిలు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, ప్లంబర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతి క్షేత్రం కాపాడుకునే బాధ్యత అందరిదీ.

## -విశ్వ హిందూ పరిషత్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:
ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కుల మత బేధాలు లేకుండా దశాబ్దాల తరబడి ప్రతిరోజు వేల మందికి అన్న ప్రసాద వితరణ చేస్తూ ఆకలి తీరుస్తున్న అవదూత శ్రీ శ్రీ శ్రీ కాశి నాయన జ్యోతి క్షేత్రం యొక్క అనుమతుల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా కాశినాయన భక్తులకు అటవీ శాఖ అధికారులకు మధ్య నెలకొన్న గందరగోళ పరిస్థితి అందరికీ తెలిసినదే.విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 7వ తారీకున జ్యోతి క్షేత్రం లో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన శౌచాలయాలను అటవీ శాఖ అధికారులు కూల్చివేయడం జరిగినదని, ఈ సందర్భముగా నెలకొన్న ఆందోళనకర పరిస్థితులకు క్షమాపణ కోరుతూ మానవ వనరుల అభివృద్ధి శాఖా మాత్యులు నారా లోకేష్ ఆ నిర్మాణాలను సొంత నిధులతో పునర్నిర్మిస్తామని ట్విట్టర్ ద్వారా పంచుకోవడాన్ని విశ్వ హిందూ పరిషత్ స్వాగతిస్తుందని అన్నారు.
13 మార్చి నాడు విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ మార్గ దర్శక మండలి సభ్యులైన పూజ్య శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి వారి ఆశీస్సులతో ఢిల్లీకి బయలుదేరిన ప్రతినిధి బృందం కేంద్ర అటవీ శాఖా మాత్యులైన భూపేంద్ర యాదవ్ ని కలసి జ్యోతి క్షేత్రం యొక్క విశిష్టతను వారి ముందుంచగా , వారు సానుకూలంగా స్పందించి 5 హెక్టార్ల భూమిని జ్యోతి క్షేత్రానికి కేటాయిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్యులతో జ్యోతి క్షేత్ర ప్రతినిధి బృందం కలవడానికి విశేష కృషి చేసినటువంటి లిభాజపా రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరికి, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.జ్యోతి క్షేత్ర ప్రతినిధి బృందంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, బద్వేలు తెదేపా ఇంచార్జ్ రితీష్ రెడ్డి, శశి భూషణ్ రెడ్డి, సింగారెడ్డి రామచంద్ర , కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, ఉమాకాంత రెడ్డి , మద్దూరు నాగరాజు , బూసిరెడ్డి నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ రంగుల పండగ హెూలీ శుభాకాంక్షలు: ఎన్ఎండి ఫిరోజ్

## సమైక్యతకు అద్దం పట్టే హెూలీ పండుగను... అందరూ సంతోషంగా జరుపుకోవాలి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:**
రంగుల పండుగ 'హెూలీ' సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెరవాడ దగ్గర ఉన్న ఆర్ఆర్ పరివార్ డాబా నందు ప్రవీణ్ కుమార్, సుధీర్ రెడ్డి, సునీల్ రెడ్డి వారి టీం ఏర్పాటు చేసిన హెూలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా జరుపుకునే హెూలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, ఈ రంగుల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హెూలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలందరికీ ఫిరోజ్ విజ్ఞప్తి చేశారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్ఎండి ఫిరోజ్ భరోసా ఇచ్చారు. ఈ హెూలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ ఫిరోజ్ మరోసారి హెూలీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు పోరాడుతాం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 14:
నంద్యాల సిపిఐ కార్యాలయంలో అర్జీదారుల సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు గోస్పాడు సిపిఐ కార్యదర్శి హరినాథ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి మహిళా సంఘం పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరైన అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సొంత ఇల్లు లేని పేదలు అనేకమంది ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు సంసారాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేద ప్రజల సొంతింటి కల నెరవేరడం లేదు గతంలో వైయస్సార్ ప్రభుత్వం నివాసయోగ్యం కాని ప్రదేశాలలో పట్టణములో ఒక సెంటు చొప్పున ఇచ్చింది కానీ ఇల్లు నిర్మించలేదు ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి గెలవడం జరిగింది ఆ హామీ ని నిలబెట్టుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాలలో ఇంటింటికి తిరిగి ఇల్లు లేని వారికి అర్జీలు ఫిలప్ చేసి తహసిల్దార్ కి ఇవ్వడం జరిగింది. త్వరగా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీని నిల బెట్టుకుని పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు నివాస యోగ్యంగా ఉండే స్థలాలలో ఇంటి పట్టాలు ఇచ్చి నిర్మాణానికి ఐదు లక్షల హౌసింగ్ లోన్లు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అర్జీదారులు బాలాజీ కాంప్లెక్స్ సావిత్రి. విశ్వనగర్ పద్మావతి. నూనెపల్లె లక్ష్మీదేవి .ఏకలవ్య నగర్ సుశీలమ్మ మారుతి నగర్ వరాలు. బర్రెల గ్రౌండ్ జ్యోతి .ప్రభుత్వ హాస్పిటల్ వెనుక సునీత .బీసీ కాలనీ కరిష్మా. సాయి బాబా నగర్ బి సరస్వతి. నందమూరి నగర్ నాగమ్మ. సుంకులమ్మ వీధి తెలుగు పేట బిబి. మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణ కే వరాలు. తో పాటు వార్డులలోని మహిళలు పాల్గొన్నారు.






# నిలబడ్డాం... బలపడ్డాం



**'అసెంబ్లీ గేటును కూడా తాకలేవని మనల్ని చాలెంజ్ చేసి.. చరచిన ఆ తొడల్ని బద్దలుకొట్టాం.. అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతో అడుగుపెట్టాం. దేశమంతా తలతిప్పి తిరిగి చూసేలా వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో ఘన విజయం సాధించాం. ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈ రోజు జయకేతనం ఎగరేస్తున్నాం' అని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో నిర్వహించిన 'జయకేతనం' సభలో ఆయన ప్రసంగించారు. తొలుత తమిళంలో ప్రసంగం మొదలుపెట్టారు.**

**పిఠాపురం మార్చి 14 ఆంధ్ర ప్రగతి :** 'భయం లేదు. భయం లేదు.. భయమన్నది లేనే లేదు. ఒక దుర్నీతి దుర్జన లోకమంతా ఎదురొచ్చినా భయం లేదు.. భయం లేదు కాబట్టే అసలే చీకటి.. గాఢాంధకారమైన వెళ్లే దారంతా గోతులు గుంతలు, లోయలు అగాధాలున్నా.. ఇళ్లేమో దూరమైనా... చేతిలో దీపం లేకపోయినా గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని గనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014లో జనసేన స్థాపించా. ఓటమి భయం లేదు కాబట్టి 2019లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం.. నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీ పార్టీని నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు.. తొడలు కొట్టారు.. ఆడపడుచులను అవమానించారు..ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయమని ప్రశ్నిస్తే గొంతెత్తితే వారిపై కేసులు పెట్టారు.. జైల్లో పెట్టారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో బం?ధించారు. టీడీపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు రోడ్డు మీదకు రావాలంటేనే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిని తిట్టని తిట్టు లేదు. పాల్జేయని అవమానం లేదు.. చేయని కుట్ర లేదు.. వేయని కుతంత్రం లేదు' అని అన్నారు. దేశం కోసం చనిపోవడానికి సంసిద్ధంగా ఉన్నానన్నారు. ఇంకా ఏమన్నారంటే.. పవన్ కల్యాణ్ అవసరాలకు ఎలా పడితే అలా మార్చేస్తారని.. లెఫ్ట్, రైట్, సెంటర్ అంటూ మారిపోతున్నారని ఓ హిందీ పత్రికలో ప్రచురించారు. నేను చేగువేరాను ప్రేమిస్తా.. నారాయణగురును గౌరవిస్తా. నేను ఎలా పడితే అలా మార్చేస్తే ఏడు సినిమాలతో సూపర్ స్టార్ అవుతానా? 2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టాను. అప్పుడు చేగువేరా, జయప్రకాశ్ నారాయణ, బాలగంగాధర్ తిలక్, మదర్ థెరిస్సా, భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాను. నేను కాలేజీలు, యూనివర్సిటీలకు వెళ్లలేదు. కానీ జ్ఞానాన్ని సముపార్జించడాన్ని చిన్నప్పటి నుంచీ ఆపలేదు. నిత్యం నేర్చుకుంటూనే ఉన్నాను. చరిత్ర, సంస్కృతి, విదేశీ వ్యవహారాలు, ఫిలాసఫీ, సామాజిక, చారిత్రక, రాజకీయ అవగాహన లేకుండా ఎందుకు పార్టీ పెడతాను? దేశ విభజన, తిరుగుబాటు, విప్లవవీరుల గురించి చదవకుండా, అర్థం చేసుకోకుండా పార్టీ పెట్టేస్తామా? వీటి కోసం ప్రత్యేకంగా తెల్లగెడ్డం. సామాన్యుడికి అర్థం కాని లిటరేచర్‌తో మాట్లాడాలా?

## మీరే నా బంధం.. అనుబంధం..

మీరే నా బంధం.. అనుబంధం, జనసేనాని రక్తసంబంధం.. మనందరికి కీలక కర్తవ్యం ఉంది. రాజకీయ ప్రస్థానంలో అలుపెరిగిన పోరాటం చేసిన తర్వాత లభించిన చరిత్రాత్మక విజయం ఇది. ఈ విజయం పసిబిడ్డ లాంటిది. ఈ బిడ్డను మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. బాధ్యతతో కాపాడుకోవాలి. అలా కాపాడుకోగలిగితే అదే పెద్దదై సమాజాన్ని కాపాడుతుంది. ఈ బిడ్డను మనందరం కంటికి రెప్పలా కాపాడుకోవాలి. జనసేన సైనికులూ.. మీరు జాగ్రత్తగా, బాగుంటే మేమూ బాగుంటాం. మీరే మమ్మల్ని కూడా క్రమశిక్షణలో పెట్టాలి.



## దాశరథి మాటల బలం..

భరత భూమి నేర్పిందో.. ప్రజా కోర్టు నేర్పిందో.. నిజమేమిటో కానీ ఒంటి చేత్తో శత్రువుపై దుమికే శక్తి ఉంది.. అని చెప్పిన దాశరథి కృష్ణమాచార్య మాట బలం తెలంగాణకే కాదు.. నెల్లూరులో చదువుకున్న నాకు కూడా ఉంది. అందుకే అలా జనసేన స్థలం తెలంగాణ అయింది. కర్మ స్థలం ఆంధ్రా అయింది. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తా. తిరుగుబాటు జెండా పట్టిస్తా.. దుష్టపాలన నుంచి విముక్తి కల్పిస్తా అన్న కృష్ణమాచార్య మాటలు.. నాకే కాదు.. మబ్బుల్లో పరుగెత్తే పిడుగులు. వేట కోసం బయటకు వచ్చిన కొదమ సింహాల్లాంటి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా ఊతం ఇచ్చాయి. ఊతమివ్వడం వల్లనే 2024 ఎన్నికల్లో దాష్టీక ప్రభుత్వాన్ని దించి. ఎన్డీయేని గెలిపించారు. అందుకే మీ అందరికీ గుండెల లోతుల్లో నుంచి ధన్యవాదాలు. కోటి దివిటీల కాంతి జ్యోతి తెలంగాణకు కరెంటు షాక్ తగిలి చనిపోబోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి దయ.. తెలంగాణ అన్నదమ్ముల దీవెన నాకు పునర్జన్మనిచ్చింది.అలాంటి తెలంగాణ తల్లికి వందనాలు.

## గద్దర్ నాకు అన్న..

బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండిలో పోతావు కొడుకో.. నైజాము సర్కరోడా. అని గాలికి గజ్జె కట్టి చేత కర్ర పట్టి.. ఆటనే, పాటనే ఆయుధంగా మరిలిచిన వాడు యువత గుండెల్లోపోరాట స్ఫూర్తి నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తంబి అని అప్యాయంగా పలకరించే. మన మధ్య లేని నా అన్న నా గద్దరన్న నేల నుంచి వచ్చిన నా తెలంగాణ జనసైనికులు, నాయకులు, వీరమహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## ఈ హెూలీ యాదృచ్ఛికం కాదు..

కొణతాల రామకృష్ణ చెప్పినట్లు హెూలీ పండుగ. హెూలీ అంటే రంగులు, ఉత్సాహం, మైత్రిని పంచే పండుగ. చెడుపోయింది మంచి వచ్చిందని రంగులు జల్లుకునే పండుగ. మన జయకేతనం ఎగరవేసిన రోజునే హెూలీ రావడం యాదృచ్ఛికం కాదు.. భగవంతుడి నిర్ణయం. అందుకే దేశ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు. జయకేతన సభకు తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, ఒడిశా నుంచీ వచ్చారు. నా సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి 400 మందికిపైగా చనిపోయారు. వారి గౌరవం కోసం సినిమాల గురించి ఈ సభలో మాట్లాడకూడదు. జనసైనికులూ నా మాట వినండి. నా మాట వినకపోవడం వల్ల 151 సీట్లు వచ్చిన పార్టీ ఓడిపోయింది.

## 2003లో పార్టీ పెడతానని చెబితే..

2003లో నేను పార్టీ పెడతానని మా నాన్నకి, అమ్మకి చెప్పాను. అప్పుడు వారిద్దరికీ నచ్చలేదు. శుభ్రమైన భవిష్యత్ పెట్టుకుని పిచ్చా అని అడిగారు. సినిమాను దృష్టిలో పెట్టుకుని నేను ఎదగలేదు. సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని ఎదిగాను. సినిమా ఉపకరణం అయింది.. అదే జీవితం కాలేదు. మీరంతా గద్దర్ రాజకీయాల ద్వారా పరిచయం కాలేదు. గద్దర్ ఖుషి సినిమా చూసి, అన్నయ్య దగ్గరకి వచ్చిన మీ తమ్ముడి కలవాలని అన్నారు. గద్దరంటే చిన్నప్పటి నుంచి నాకు ఇష్టం. దేశం కోసం, సమాజం కోసం ఆలోచించేవాడివి. ఏ మేరా భరతమాతను సంకెళ్లలో బంధించి పెట్టావు కదా.. నీ భావం నాకు అర్థం అయిందన్నారు. ఆ రోజు నుంచి మా ఇద్దరికీ స్నేహం ఏర్పడింది. అన్నదమ్ముల బంధం అయింది.

## భగవంతుడి మాయ..

పాలిటిక్స్ చేస్తానని, సినిమాల్లోకి వస్తానని ఎవరూ ఊహించలేదు. నేనూ ఊహించలేదు. తొలిప్రేమ సినిమా హిట్ తర్వాత ఒక రోజు నేను, ఆనంద్‌సాయి, మరో మిత్రుడితో కలిసి సెకండ్ షో సినిమాకి వెళ్లి.. ఇంటికి వచ్చేసరికి మా నాన్న ఇంటి బయట నా కోసం ఎదురుచూస్తున్నారు. ఆలస్యంగా వచ్చానని తిట్టారు. అప్పటికే మూడు సినిమాలు హిట్ అయ్యాయి.. తొలిప్రేమ విజయవంతంగా నడుస్తోంది.. ఇంకా నన్ను చిన్నపిల్లవాడిలా చూస్తే ఎలా అని అడిగాను. ఆ తర్వాత మరీ ఎక్కువగా తిట్టారు.

## ఆ ప్రొఫెసర్‌కు ధన్యవాదాలు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఆయన జనసేన పార్టీ కాదు. బహుజన సిద్ధాంతాలు, అంబేద్కర్ ఆశయాలు, అణగారిన వర్గాల కోసం నిలబడిన వ్యక్తి. చాలామంది విద్యార్థులను పీహెచ్‌డీల కోసం తయారు చేసే వ్యక్తి. ఆయన ఎప్పుడూ నా వెంటనే ఉన్నారు.

## సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు..

2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. కలిసి పోరాటం చేశాం. కష్టాలు ఉన్నప్పుడు చేయి అందించాం. అది గుర్తుపెట్టుకుని డిప్యూటీ సీఎంగా కలిసి ఒక వ్యక్తితో బలంగా ప్రయాణం చేస్తున్నాను. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడు, హైటెక్ సిటీకి రూపకల్పన చేసిన దార్శనికుడు, క్లెమోర్ మైన్స్‌తో పేల్చేస్తే.. తర్వాతి రోజు చొక్కా దులుకుని వచ్చి డ్యూటీలో చేరిన బలమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆయనకు, లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు.

## సనాతన ధర్మంపై సర్టిఫికెట్ అక్కర్లేదు..

సనాతన ధర్మం నా రక్తంలో ఉంది. 14 ఏళ్ల నుంచి దీక్షలు చేస్తున్నాను. అయ్యప్పస్వామి దీక్షా చేశాను. సనాతన ధర్మంపై నాకు సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. 219 దేవాలయాలను అపవిత్రం చేస్తే.. అంతర్వేది రథాన్ని కాల్చేస్తే.. రాముల వారి విగ్రహం నుంచి శిరసును వేరే చేస్తే ఎందుకు బయటకు రాలేదంటున్నారు. కానీ ఆ రోజే స్పందించాను. మా నాన్న 20 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు.. తర్వాత రామభక్తుడు అయిపోయారు. మా ఇంట్లో నిత్యం రామనామం జపించేవారు. రాముడి విగ్రహం తల నరికేస్తే కోపం రాకూడదంటే ఎలా..? మహ్మద్ ప్రవక్తను దూషించి బతకగలరా..? ఏసుక్రీస్తు, మేరీమాతను అనగలరా..? పార్వతీదేవిని మాత్రం ఇష్టారాజ్యంగా తిడతారు. నోరు మూసుకుని కూర్చోవాలా..? ఆ జనరేషన్ పోయింది. తప్పును తప్పుగానే చెబుతాను. 15 నిమిషాలు పోలీసులు కళ్లు మూసుకుంటే హిందువులకు తామంటే ఏమిటో చూపిస్తామంటూ ఓల్డ్ సిటీలో నాయకులు అంటే తప్పు పట్టకూడదా..? అల్లాను ద్వేషించమని సనాతన ధర్మం మాకు చెప్పలేదు. కుహనా సెక్యులర్‌వాదుల వల్ల ఇలా అవుతోంది. అన్ని మతాలకు శిక్ష ఒక్కటే ఉండాలి. గుజరాత్‌లో ముస్లింలు చనిపోతే.. దానికి దారి తీసిన పరిస్థితుల గురించి ఆలోచించాలి. గోద్రా మారణహెూమం ఎందుకు జరిగిందని ఆలోచిస్తే.. రామభజన చేసినందుకు రైలును తగులబెట్టారు. రెండూ తప్పే.

## అన్నీ దేశ భాషలే కదా!

ప్రస్తుతం భాష, సంస్కృతినీ తిడుతున్నారు. హిందీని రుద్దుతున్నారంటా హడావుడి చేస్తున్నారు. అన్నీ దేశ భాషలే కదా! తమిళనాడులో హిందీ వద్దని అంటున్నారు. అలాగైతే తమిళ సినిమాలను హిందీలోకి అనువదించకండి.. హిందీవాళ్ల డబ్బులు కావాలి. కానీ హిందీ భాష వద్దంటే ఎలా? భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. దేశానికి తమిళం సహా బహుళ భాషలు కావాలి. బహుభాషలే దేశానికి మంచిది. నార్త్, సౌత్ విభజన, కుల గణన, డీలిమిటేషన్, త్రిభాషా ఫార్ములా గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. ఆంధ్రాను విభజిస్తే దేశంలో ఉండమని చాలా మంది అప్పుడన్నారు. దేశాన్ని కట్ చేయడానికి ఇండియా కేకు ముక్కా? ఇండియా అంటే.. ఉత్తర భారతదేశం హిమాలయాల్లో పరమశివుడున్న కైలాసం దగ్గర నుంచి దక్షిణ భారతంలో మురుగన్ నివాసం వరకు. దేశాన్ని విడగొట్టే ధైర్యం, సాహసం ఎవరికైనా ఉందని నేను అనుకోను. రాజకీయ వైరుధ్యాలతో దేశాన్ని ముక్కలు చేయవద్దు. డీలిమిటేషన్‌పై చర్చ పెట్టండి. అంతేగానీ రూపీ సింబల్ మార్చేస్తాం. నా భాషలో పెడతానంటే! ఏ రాష్ట్రం వాళ్లు అలా అనుకుంటే ఎలా..? వివేకం, ఆలోచన ఉండాలి. విధ్వంసం చేయడం చాలా



సులువు.. నిర్మాణం చాలా కష్టం. తమిళనాడులో చదువుతున్న సమయంలో నేనూ వివక్షకు గురయ్యాను. గోల్టి అని నన్ను పిలిచేవారు. గోల్టి అంటే తెలుగుకు రివర్స్ అని మా మాస్టర్ చెప్పారు.

## బలమైన నాయకత్వం అవసరం

అల్లరి చిల్లరిగా ఉండే వారు నాకు అవసరం లేదు. నిలకడగా ఉండే వారే నా సైన్యం. డిప్యూటీ సీఎం అయ్యాక.. పుస్తకాల బరువుతో వీపు వంగిపోతున్న పిల్ల వాడికి ఆ బరువు తగ్గిస్తే ధన్యుడిని అనుకునేవాడిని. చుక్క నీటి కోసం ఏడ్చే గిరిజనులకు ఒక్క బిందెడు మంచి నీరు ఇస్తే బాగుంటుందనుకునేవాడిని. డోలీ మోతలతో ఇబ్బందులు పడే కొండ ప్రాంతాల్లో ఒక రోడ్డు వేయించగలమా అని అనుకునేవాడిని. మీ అందరి దయ, పట్టుదలతో నాలుగు వేల పైచిలుకు కిలోమీటర్ల రోడ్లు వేయించగలిగాం. రూ.2,500 కోట్లకు పైగా ఖర్చు చేసి రోడ్లు వేశాం. అనుకుంటే ఎంతైనా చేయగలం. నాకు ఈజీగా, గోల చేసే వ్యక్తులు వద్దు.. దేశం కోసం నిలబడే, చీల్చి చెండాడే యువత కావాలి. పాకిస్థాన్ విభజన ఎందుకు ఆపలేపోయారంటే యువరక్తాన్ని తయారుచేయలేకపోయామని సర్దార్ పటేల్ చెప్పారు. నేను వికసిత్ భారత్ ను నిర్మించగలిగే యువత నాయకత్వాన్ని ఆలోచిస్తున్నాను. ఊరికి వంద మంది నేతలను జాతీయ స్థాయికి పంపించడమే నా లక్ష్యం.. 2047కి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండాలి. దేశాన్ని, సమాజాన్ని నడిపే నేతలు మీలో నుంచి పుట్టాలి. ఏపీ, తెలంగాణ నుంచి దేశాన్ని ప్రభావితం చేసే వంద మంది యువ నాయకులను తయారుచేయాలి. దానికి పని చేద్దాం. సరైన నాయకుడు లేకపోతే చిల్లర, పనికిమాలిన వేషాలు వేస్తారు. వైసీపీ వాళ్లు మళ్లీ వచ్చారంటే తప్పు మనది. బలహీనత మనది అవుతుంది.



# సంపదలోనూ వరుణ్ 'చక్రవర్తి'నే!



ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరపున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. అతనికి ఆదాయం ఐపీఎల్ ఒప్పందాలు, మ్యాచ్ ఫీజులు, బ్రాండ్ కాంట్రాక్టులు, పెట్టుబడుల ద్వారా వస్తుంది.

# మ్యూజిక్ డైరెక్టర్‌తో స్మృతి మంధాన ప్రేమాయణం!



స్మృతి మంధాన ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెటర్లలో ఒకరు. ఆమె బ్యాటింగ్ స్టైల్, అద్భుతమైన ఫుట్‌వర్క్, ఆత్మవిశ్వాసంతో కూడిన ఆటతీరు ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. కానీ క్రికెట్ మాత్రమే కాదు, ఆమె వ్యక్తిగత జీవితం కూడా అభిమానుల్లో ఎప్పుడూ చర్చనీయాంశంగా మారుతూ ఉంటుంది. ముఖ్యంగా, ప్రముఖ సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో ఆమె ప్రేమాయణం తరచుగా వార్తల్లో నిలుస్తూనే ఉంది. స్మృతి మంధాన ప్రస్తుతం ఆర్సీబీ మహిళల జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తోంది. 2024లో ఆమె నాయకత్వంలో ఆర్సీబీ టైటిల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే, 2025 ఎడిషన్‌లో జట్టు కొన్ని అడ్డంకులను ఎదుర్కొంది. ప్లేఆఫ్ రేసులో వెనుకబడినా, మంధాన చివరి మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఈ నేపథ్యంలో, యూట్యూబ్ చానల్‌లో ప్రసారమయ్యే "ఆర్సీబీ పాడ్‌కాస్ట్"లో స్మృతి మంధాన స్పెషల్ గెస్ట్‌గా హాజరైంది. ఈ కార్యక్రమాన్ని ఫన్నీ ఇంటర్వ్యూలతో ఆకర్షణీయంగా మార్చే వ్యక్తి మిస్టర్ నాగ్స్ (డానిష్ సైత్). ఈసారి కూడా తన వ్యంగ్యప్రశ్నలతో మంధానను కొంత ఇబ్బందికి గురిచేశారు.ఇంటర్వ్యూలో మిస్టర్ నాగ్స్, "మీ జీవితంలో ప్లస్ పాయింట్ ఏది?" అని ఆమెను అడిగారు. మొదట, మంధాన అనుమానంగా చూసింది. అయితే వెంటనే, ఆయన పలాష్ ముచ్చల్ గురించి సూచిస్తున్నట్లు స్పష్టమైంది. దీంతో, స్మృతి ఒక్కసారిగా నవ్వేసింది, తర్వాత కొద్దిసేపు సిగ్గుపడిపోయింది. ఈ క్షణం %=జదీ% అభిమానులకు ఎంతో సరదాగా అనిపించింది. సోషల్ మీడియాలో ఈ క్లిప్ విపరీతంగా వైరల్ అవుతూ, అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. స్మృతి మంధాన-పలాష్ ముచ్చల్ ప్రేమలో ఉన్నారని గత కొన్నేళ్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇద్దరూ 2018 నుంచి డేటింగ్‌లో ఉన్నట్లు సమాచారం. పలాష్ ముచ్చల్, బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు. అతని పాటలు యువతలో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాయి. అయితే, స్మృతి, పలాష్ ఇద్దరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా పబ్లిక్‌గా ప్రదర్శించరు. కానీ అప్పుడప్పుడు వారిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తూ ఉంటాయి. ఆమె మ్యాచ్‌ల్లో బిజీగా ఉండగా, పలాష్ తన మ్యూజిక్ ప్రాజెక్ట్స్‌తో దూసుకుపోతున్నాడు. అయినప్పటికీ, ఇద్దరూ ఒకరికొకరు పూర్తిగా సపోర్ట్ చేస్తుంటారు. ముచ్చల్ తరచుగా మంధాన మ్యాచ్‌లను అంచనా వేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటాడు. ఇదే ప్రేమికుల మధ్య అర్థం చేసుకోవడం ఎలా ఉండాలి అనే దానికి ఒక గొప్ప ఉదాహరణ అని చెప్పవచ్చు.

# ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా అక్షర్ పటేల్

### • అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం



ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపింది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రెనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.

# సాక్షి పంత్ పెళ్లిలో నవ్వులే పువ్వులు

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ పెళ్లి ఇటీవల ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడకుకు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు హాజరయ్యారు. అందరిలోకెల్లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఫ్యామిలీతో అటెండ్ అయ్యాడు. పెళ్లికి ముందు నిర్వహించిన సంగీత్ కార్యక్రమంలో కూడా ధోనీ సందడి చేశాడు. పెళ్లి సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ధోనీ, సాక్షి, పంత్ మధ్య ఆకర్షణీయ సంభాషణ జరిగింది. అక్కడున్న వాళ్లు ఏదో ప్రశ్న అడుగా.. తమ రిలేషన్ షిప్ లో ధోనీనే లక్కీ అని సాక్షి మురిపెంగా చెప్పింది. దీంతో అక్కడున్న వారంతా హుషారయ్యారు. మధ్యలోకి ఎంటరైన పంత్.. ఆడవాళ్లందరూ ఇలాగే అనుకుంటారని కౌంటర్ వేయడంతో అక్కడంతా నవ్వులు పువ్వులు పూశాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లేకులు, షేర్లతో హెూరెత్తిస్తున్నారు. ఈ పెళ్లికి భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా హాజరయ్యాడు. ధోనీతో కలిసి తను ఫొటోలు దిగాడు. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. నిజానికి 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ భారత్ సాధించడంలో వీరిద్దరూ కీలకపాత్ర పోషించారు. టీమంతా కలిసి కప్పు సాధిస్తే, ధోనీనే మొత్తం క్రెడిట్ కొట్టేస్తున్నాడంటూ గతంలో పలు సందర్భాల్లో పరోక్షంగా ధోనీపై గంభీర్ విమర్శలు చేశాడు. ఆ తర్వాత వీరెప్పుడు వేదికను పంచుకోలేదు. వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు లేవని ప్రచారంలో ఉంది. సోషల్ మీడియాలో వీరిద్దరి ఫాలోవర్లు అప్పుడప్పుడు ఫ్యాన్స్ వార్ కూడా చేస్తుంటారు. ఈ వేడుకకు మాజీ క్రికెటర్ సురేశ్ రైనా కూడా హాజరయ్యాడు. పెళ్లికి ముందు పంత్ తో కలిసి రైనా చేసిన డ్యాన్స్ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాను ఒక ఊపాయి. తమలోని డ్యాన్సింగ్ టాలెంట్ ని వీరిద్దరూ ప్రదర్శించారని అభిమానులు మురిసిపోయారు.

# ఫైనల్లోకి ముంబై ఇండియన్స్

### • గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం

డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అన్నిరంగాల్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ముంబై.. గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై 47 పరుగులతో విజయం సాధించింది. ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 213 పరుగులు చేసింది. ఓపెనర్ హీలీ మధ్యూస్ (50 బంతుల్లో 77, 10 ఫోర్లు, 3 సిక్సర్లు), వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ (41 బంతుల్లో 77, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్థ సెంచరీలతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరిద్దరూ రెండో వికెట్ కు 133 పరుగులు జోడించడంతో ముంబై భారీ స్కోరు సాధించింది. బౌలర్లలో డానియెల్ గిబ్సన్ కు రెండు వికెట్లు దక్కాయి. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన గుజరాత్.. ఛేజింగ్ లో చేతులెత్తేసింది. 19.2 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటై, ఓడిపోయింది. ఓపెనర్ గిబ్సన్ (34) బ్యాటింగ్ లోనూ రాణించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో హీలీ మధ్యూస్ 3, అమెలియా కెర్ రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ విజయంతో ముంబై ఫైనల్ కి అర్హత సాధించింది. శనివారం (మార్చి 15న) ఇదే వేదికపై జరిగే తుదిపోరులో రెండుసార్లు ఫైనలిస్టు ఢిల్లీ క్యాపిటల్స్ ను ఢీకొననుంది. ముంబై విజయం సాధించింది అంటే బ్యాటర్ల ప్రతిభతోపాటు ఆరంభంలోనే మంచి పార్ట్నర్ షిప్ లను నమోదు చేయడంలోనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్టార్టింగ్ లోనే యస్తిక భాటియా (15) ఔటైనా, బ్రంట్ తో కలిసి హీలీ తన జోరును కొనసాగించింది. వీరిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో రాకెట్ వేగంతో స్కోరు దూసుకుపోయింది. ముఖ్యంగా హీలీ కంటే బ్రంట్ చాలా వేగంగా ఆడింది. ప్రతి ఒక్క బౌలర్ పై ఆధిపత్యం ప్రదర్శిస్తూ జట్టుకు భారీ స్కోరు అందించారు. ఈ క్రమంలో 36 బంతుల్లో ఫిఫ్టీ చేసుకున్న హీలీ ఔటైంది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (12 బంతుల్లో 36, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) 300 స్ట్రైక్ రేట్ తో పరుగులు సాధించింది. దీంతో జట్టు భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో కశ్వీ గౌతంకి ఒక వికెట్ దక్కింది. భారీ టార్గెట్ ఛేదనలో గుజరాత్ సరైన వాడిని చూపించలేకపోయింది. ఒత్తిడికి తలొగ్గి, తేలికగా వికెట్లు సమర్పించుకుని పరాజయం పాలైంది. ఆరంభంలోనే బేత్ మూనీ (6) వికెట్ కోల్పోయిన గుజరాత్.. ఆ తర్వాత వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. హర్లీన్ డియోల్ (8), కెప్టెన్ యాష్లీ గార్డెనర్ (8) చేతులెత్తేశారు. అంతకుముందు గిబ్సన్ కాస్త పోరాట పటిమ ప్రదర్శించింది. మధ్యలో ఫోబ్ లిచ్ ఫిల్డ్ (31), భారతి ఫుల్మలి (30) జట్టును గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. అయితే ముంబై బౌలర్లు విజృంభించడంతో నాలుగు బంతులు మిగిలిఉండగానే గుజరాత్ ఇన్నింగ్స్ కు తెరపడింది. మిగతా బౌలర్లలో షబ్నిం ఇస్మాయిల్, బ్రంట్ కు తలో వికెట్ దక్కింది.



# బ్రిటన్‌లో చిరంజీవికి అరుదైన గౌరవం

## బ్రిటన్ పార్లమెంట్లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కారం

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవికి తాజాగా మరో అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ ప్రభుత్వం ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న యూకే పార్లమెంటు (హౌస్ ఆఫ్ కామన్స్)లో ఈ అవార్డును చిరుకు అందజేయనున్నట్లు పేర్కొంది.యూకేకి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవిని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ... సినిమా, ప్రజాసేవ, దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు.

ఇక బ్రిడ్జ్ ఇండియా అనేది యూకేలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు, వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంది. కాగా, బ్రిడ్జ్ ఇండియా సంస్థ జీవిత సాఫల్య పురస్కారాన్ని తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది.బ్రిటన్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ




అంతర్జాతీయ వేదికపై చిరంజీని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వడం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గతేడాది అత్యంత సమర్ధవంతమైన నటుడు, డ్యాన్సర్ గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో కూడా చోటు సంపాదించారు. ఏ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును సైతం ప్రదానం చేసింది.

# మే 9న 'హరిహర వీరమల్లు'




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి హోలీ పండుగ సందర్భంగా మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మేరకు ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసిన నిర్మాణ సంస్థ మే 9న సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇక తాజాగా విడుదలైన కొత్త పోస్టర్‌లో పవన్‌తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ కూడా గుర్రపు స్వారీ చేస్తూ కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ ద్వారా మేకర్స్ పవన్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు హోలీ విషెస్ తెలియజేశారు. కాగా, ఇంతకుముందు మార్చి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ తేదీని మార్చారు. విడుదల తేదీని మే 9కి వాయిదా వేశారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి బాణీలు అందిస్తున్న ఈ మూవీకి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 17వ శతాబ్దంలో సాగే కథ నేపథ్యంలో రెండు భాగాలుగా తీసుకురానున్నారు. ఈ చిత్రంలో పవన్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా... బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి, సునీల్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు.



# రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్


కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# చెత్త ప్రశ్నకు సమాధానం ఎందుకు



ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మలయాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసింది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు. ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మీ శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ది కుమార్, మురళీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.

# అప్పుడు నేను తప్పు చేశాను.. ఇప్పుడు మానేశా.. : సుప్రీత




సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్ గా సినిమా చేస్తుంది. మొనీమధ్యే అమర్ దీప్ హీరోగా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇదిలా ఉంటే తాజాగా సుప్రీత ఓ ఆసక్తికర వీడియోను షేర్ చేసింది. ఇక ఇప్పుడు ఎక్కడ చూసిన బెట్టింగ్ యాప్స్ పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. దాంతో పోలీసులు కూడా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ కు సీరియస్ వార్నింగ్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చెయ్యొద్దు అంటూ అవేర్నెస్ చేస్తున్నారు కొందరు. అలానే సుప్రీత కూడా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయకండి అంటూ ఓ వీడియో చేసింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారు. నేను కూడా గతంలో చేశాను ఇప్పుడు మానేశాను అని తెలిపింది. ఎవ్వరూ బెట్టింగ్ యాప్స్ ను నమ్మకండి. ఈజీ మనీకి అలవాటుపడకండి. బెట్టింగ్ యాప్స్ ను డిలీట్ చేయండి అంటూ వీడియో చేసింది. అలాగే ఆమె తల్లి సురేఖ వాణి కూడా ఓ వీడియో చేశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


# కేబీసీ హోస్ట్‌కు అమితాబ్ గుడ్‌బై

కౌన్ బనేగా కరోడ్ పతి

ఈ షో ఆధారంగానే పలు భాషలలో ఇలాంటి షోలు రూపొంది మంచి సక్సెస్ అయ్యాయి. అయితే హిందీలో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వస్తోన్న ప్రముఖ క్విజ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి ఎంతో మందికి మంచి వినోదం పాటు విజ్ఞానం కూడా అందించింది. హోస్ట్ సీట్‌లో అమితాబ్ బచ్చన్ తప్ప మరో సెలబ్రిటీని ఎవరు కూడా పెద్దగా ఊహించుకోలేకపోయారు. ఇటీవలే 16వ సీజన్ పూర్తి కాగా.. ఈ షో హోస్ట్ నుంచి అమితాబ్ తప్పుకుంటారనే వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేశాయి. బిగ్ బి ఈ షోను వీడుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల గుండె పగిలినం పని అయింది. అయితే ఒకవేళ అమితాబ్ బచ్చన్' నుంచి వెళ్ళిపోతే ఆయన స్థానంలో షారూఖ్ ఖాన్ లేదా ఐశ్వర్యరాయ్ హోస్ట్‌గా వస్తారని కూడా ప్రచారం జరిగింది. గత కొద్ది రోజులుగా ఇలా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిగ్ బీ క్లారిటీ ఇచ్చేశారు. 16వ సీజన్ చివరి ఎపిసోడ్‌లో మాట్లాడిన ఆయన ఎమోషనల్ స్పీచ్ ఇస్తూ అన్ని రూమర్స్‌కి చెక్ పెట్టారు. గత 16 సీజన్లలో కౌన్ బనేగా కరోడ్‌పతి విశేష ఆదరణ పొందింది. నేను హోస్ట్‌గా వ్యవహరించిన ప్రతిసారీ ఆడియన్స్ నుంచి నాకు ఎంతో ప్రేమ మద్దతు లభించింది. గత 25 ఏళ్లుగా మమ్మల్ని అదే ప్రేమ, మద్దతు నిలబెట్టింది. ఈ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం నిజంగా విజయవంతమైందని నేను నమ్ముతున్నాను. ఇక లేడిస్ అండ్ జెంటిల్మెన్ వచ్చే సీజన్‌లో మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. మీ కృషిని నమ్మండి, కలలని సజీవంగా ఉంచుకోండి. ఎక్కడ ఆగకండి, ఎవరికి తలవంచకండి. మీరు ఇప్పుడు ఎలా ఉన్నారో అలానే ఉంటే వారు విలువైన వారు. ఈ సీజన్ నుండి నిష్క్రమిస్తున్నాను. తిరిగి వచ్చే సీజన్‌లో కలుద్దాం అని అమితాబ్ బచ్చన్ అనడంతో వచ్చే సీజన్‌కి కూడా ఆయనే హోస్ట్‌గా ఉంటారని అందరికి ఓ క్లారిటీ వచ్చేసింది. ఇక అమితాబ్ విషయానికి వస్తే 80 ఏళ్ల వయస్సులో కూడా చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నారు.షోలు, సినిమాలతో సందడి చేస్తున్నారు. గతేడాది ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో మెప్పించిన ఆయన రజినీ వేట్టయాన్ సినిమాలో జస్టిస్ సత్యదేవ్‌గా కనిపించి అలరించారు. ప్రస్తుతం అమితాబ్ 'రామాయణ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.



# సరికొత్త రికార్డు సృష్టించిన 'సంక్రాంతికి వస్తున్నాం'



విక్టరీ వెంకటేశ్ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన కామెడీ ఎంటర్టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సూపర్ హిట్ అయింది. ఈ చిత్రం రూ. 300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ ను షేక్ చేసింది. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరిలు కథానాయికలుగా నటించారు. ఈ చిత్రం ఇటీవలే అటు టీవీతో పాటు, ఇటు ఓటీటీలోకి వచ్చింది. టీవీ ప్రీమియర్ టీఆర్పీ రేటింగ్ లో ఈ సినిమా సరికొత్త రికార్డు సృష్టించింది. మార్చి 1న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు ఛానల్లో ఈ చిత్రం టెలికాస్ట్ అయింది. ఈ చిత్రానికి ఏకంగా 15.92 రేటింగ్ నమోదయింది. ఈ రేటింగ్ కేవలం జీ తెలుగు ఎస్డీ ఛానల్స్ కు సంబంధించినది. జీ తెలుగు హెచ్డీలో 2.3 రేటింగ్ సొంతం చేసుకుంది. మొత్తంగా 18కి పైగా రేటింగ్ నమోదయింది.మార్చి 1న సాయంత్రం 6 గంటలకు ఓటీటీలో స్ట్రీమింగ్ ప్రారంభమయింది. తొలి 12 గంటల్లోనే ఏకంగా 100 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్ నమోదయ్యాయి. ఆర్ఆర్ఆర్, హనుమాన్ వంటి సినిమాల రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలుగొట్టింది. 200 మిలియన్లు, 300 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్ రికార్డులను కూడా సొంతం చేసుకుంది.